భవిష్యత్ తరాల కోసం చెట్లను సంరక్షించాలి

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్
- కూప్‌సింగ్ కుంటలో వన మహోత్సవం

మెట్‌పల్లి: వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పక్కన కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది

మెట్‌పల్లి, జూలై 18: భవిష్యత్ తరాల కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా చెట్లను సంరక్షించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కోరారు. మెట్‌పల్లి పట్టణంలోని కూప్‌సింగ్‌కుంటలో గురువారం మున్సిపల్ ఆధ్వర్యంలో చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పదేండ్ల కిందట ఏడారిని తలపించిన తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పాలనలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ హరిత తెలంగాణ మార్చారని, దేశంలోనే అత్యధికంగా మొక్కలు నాటిన రాష్ట్రంగా తెలంగాణను నిలిపారని కొనియాడారు. హరితహారం పేరును వనమహోత్సవంగా మార్చినప్పటికీ పథకాన్ని కొనసాగిస్తున్నందుకు ప్రస్తుత ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. జన్మదినం, పెళ్లిరోజు సందర్భంగా మొక్కలు నాటాలని, మొక్కలు నాటడంతో పాటు సంరక్షణ బాధ్యతను తీసుకోవాలని సూచించారు. చెట్లను నరికే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత, వైస్ చైర్మన్ చంద్రశేఖర్‌రావు, కమిషనర్ మోహన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా. రాణవేని సత్యనారాయణ, ఒజ్జెల బుచ్చిరెడ్డి, లంక గంగాధర్, పురుషోత్తం, మున్సిపల్ సిబ్బంది రత్నాకర్, ముజీబ్, నిజామొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సాయిరామ ఆలయంలో పూజలు

కోరుట్ల, జూలై 18: పట్టణంలోని సాయిరామ ఆలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పూజలు చేశారు. ఆలయంలో వ్యాస గురు పౌర్ణమిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన సామూహిక సాయి సచ్చరిత పారాయణం కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. భక్తులకు సాయి సచ్చరిత గ్రంథాలను ఎమ్మెల్యే అందజేశారు. ఆలయ ఈవో కాంతారెడ్డి, నాయకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

పల్లె దవాఖానల్లో మెరుగైన వైద్య సేవలు

- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్
- దవాఖాన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

రాయికల్, జూలై 18: పల్లె దవాఖానల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందుతున్నదని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. రాయికల్ మండలం మైతాపూర్ గ్రామంలో పల్లె దవాఖాన భవన నిర్మాణ పనులకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. పట్టణంలోని గుడాటి రెడ్డి సంఘంలో 66 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, 116 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోర హనుమాండ్లు, వైస్ చైర్మన్ గండ్ర రమాదేవి, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, తహసీల్దార్ ఖయ్యూం, ఎంపీడీవో, ఇన్‌చార్జి కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్ అనురాధ, కో-ఆప్షన్ సభ్యులు సోహెల్, మహేంద్ర బాబు, జిల్లా వైద్యాధికారి సమీయొద్దీన్, డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్, నాయకులు గన్నె రాజిరెడ్డి, కోల శ్రీనివాస్, తిరుపతి గౌడ్, శ్రీనివాస్ గౌడ్, వికాస్, గంప ఆనందం, మోహన్, మహేంద్ర బాబు, రాజేందర్, నారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

పంట రుణమాఫీపై వీడియో కాన్ఫరెన్స్

ధర్మపురి: సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని రైతులతో కలిసి వింటున్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్

మల్లాపూర్/మల్యాల/కొడిమ్యాల/సారంగాపూర్/ వెల్గటూర్/ మెట్‌పల్లి రూరల్/ మేడిపల్లి, జూలై 18: జిల్లాలోని పలు రైతు వేదికల్లో గురువారం పంట రుణ మాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు వ్యవసాయాధికారులు, రైతులు హాజరయ్యారు. రుణమాఫీపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని తిలకించారు. మల్లాపూర్‌లో ఏడీఏ లావణ్య, ఎంపీడీఓ రాజేందర్‌రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి, అధికారులు, రైతులు పాల్గొన్నారు. సారంగాపూర్‌లో వ్యవసాయాధికారులు అనూష, ఆంజనేయులు, వెంకటేశ్, సింగిల్ విండో చైర్మన్లు ముప్పాల రాంచందర్ రావు, నవీన్ రావు, ఏలేటి నర్సింహా రెడ్డి, సీఈవోలు తిరుపతి, శివ, ఏఈ సతీశ్, నాయకులు, రైతులు పాల్గొన్నారు. మల్యాలలో తహసీల్దార్ మునీంధర్, సహకార సంఘం చైర్మన్ ముత్యాల రాంలింగారెడ్డి, ఏఈవోలు కారుణ్యకుమార్, ప్రశాంత్‌కుమార్, శ్రీనివాస్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు. కొడిమ్యాలలో ఏవో పర్లపల్లి జ్యోతి, ఎంపీడీవో స్వరూప, ట్రాన్స్‌కో ఏఈ రఘునాథ్, ఏఈవోలు, రైతులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. వెల్గటూర్ మండలం కుమ్మరిపల్లిలో రైతు వేదికలో విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఏవో కరుణ, తహసీల్దార్ శేఖర్, ఎంపీడీవో రవీందర్‌రెడ్డి, ఏఈవోలు మౌనిక, అజయ్, మౌనిక, ప్యాక్స్ చైర్మన్లు గోలి రత్నాకర్, గూడ రాంరెడ్డి, మాజీ చైర్మన్లు మద్దుల గోపాల్‌రెడ్డి, గుండేటి జితేందర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తాటిపర్తి శైలేందర్‌రెడ్డి, మేర్గు మురళి, గుండాటి సందీప్‌రెడ్డి, పూదరి రమేశ్, గండ్ర శ్రీకాంత్ రావు, మేర్గు నరేశ్ రైతులు పాల్గొన్నారు. మేడిపల్లి రైతు వేదికలో కలెక్టర్ సత్యప్రసాద్, ఆర్డీవో ఆనంద్‌కుమార్, జిల్లా వ్యవసాయాధికారి వాణి, తహసీల్దార్లు వసంత, రవికిరణ్, ఎంపీడీవో పద్మావతి, ఏవో చంద్రదీపక్, భీమారం, మేడిపల్లి కాంగ్రెస్ మండలాధ్యక్షులు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, ఏనుగు రమేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మెట్‌పల్లి మండలం బండలింగాపూర్ రైతువేదికలో ఏవో షాహిద్ అలీ, ఏఈవోలు, బండలింగాపూర్ సహకార సంఘం అధ్యక్షుడు నేరెళ్ల శంకర్‌రెడ్డి, మెట్‌పల్లి సహకార సంఘం మాజీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ

ధర్మపురి, జూలై 18: ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం పంట రుణమాఫీ ప్రకటించిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ పేర్కొన్నారు. తిమ్మాపూర్ రైతువేదికలో పంట రుణమాఫీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన రైతులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని విన్నారు. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మణ్‌కుమార్ మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి చిలుముల రాంచందర్, తహసీల్దార్ కృష్ణచైతన్య, నాయకులు సంగనబట్ల దినేశ్, జక్కు రవీందర్, చిలుముల లక్ష్మణ్, వేముల రాజేశ్, సుముఖ్ తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్: సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని వింటున్న అధికారులు, రైతులు, నాయకులు

రుణమాఫీ వర్తింపజేయాలి

మాట్లాడుతున్న కలెక్టర్ సత్యప్రసాద్, పక్కన ఇతర అధికారులు

జగిత్యాల, జూలై 18: రైతులకు పంట రుణమాఫీ వర్తింపజేయాలని కలెక్టర్ బీ సత్యప్రసాద్ సూచించారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం ఆయన బ్యాంక్, వ్యవసాయాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ, రుణమాఫీ అమలులో ప్రభుత్వ నిబంధనలు పాటించాలని బ్యాంక్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో 300 మంది లబ్ధిదారుల రుణాలు రిజెక్ట్ అయినట్లు తెలిపారు. రైతుమిత్ర, కౌలు రైతులు అర్హులు కాదని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో రఘువరన్, ఎల్‌డీఎం రామ్‌కుమార్, జిల్లా వ్యవసాయాధికారి వాణి, డీఆర్డీవో సంపత్ రావు, బ్యాంక్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్వోసీ అందజేత

మెట్‌పల్లి/కోరుట్ల రూరల్, జూలై 18: మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన లక్ష్మి అనారోగ్యంతో బాధపడుతుండగా రూ.లక్ష ఎల్వోసీ మంజూరైంది. కాగా, గురువారం క్యాంపు కార్యాలయంలో లక్ష్మి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల ఎల్వోసీ అందజేశారు. ఎమ్మెల్యేకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకుడు తుక్కారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీపై సంబురాలు

జగిత్యాల: కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలు ఉన్న ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

కోరుట్ల రూరల్/కథలాపూర్/ఇబ్రహీంపట్నం/మల్లాపూర్/సారంగాపూర్/కొడిమ్యాల/పెగడపల్లి, జూలై 18: రాష్ట్ర ప్రభుత్వం గురువారం పంట రుణమాఫీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ శ్రేణులు సంబురాలు జరుపుకొన్నారు. కోరుట్ల మండలం అయిలాపూర్ రైతు వేదికలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు, పార్టీ శ్రేణులు, రైతులు పాలాభిషేకం చేశారు. కథలాపూర్ రైతు వేదికలో సీఎం రేవంత్‌రెడ్డి, విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. అలాగే, ఇబ్రహీంపట్నం రైతు వేదికలో, స్థానిక ఇందిరా గాంధీ చౌరస్తా వద్ద సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు, రైతులు పాలాభిషేకం చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. మల్లాపూర్ రైతు వేదిక ఆవరణలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి ఆధ్వర్యంలో రైతులు, నాయకులు పాలాభిషేకం చేశారు. బీర్‌పూర్‌లోని తెలంగాణ తల్లి చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి చిత్రపటాలకు మండల కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు. కొడిమ్యాల బస్టాండ్, పూడూర్ రైతు వేదిక వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్రపటాలకు కాంగ్రెస్ మండల నాయకులు, రైతులు పాలాభిషేకం చేశారు. పెగడపల్లిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం చేశారు.

రైతే దేశానికి వెన్నెముక

జగిత్యాల, జూలై 18: రైతే దేశానికి వెన్నెముక అని, అన్నదాతల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంట రుణమాఫీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలు ఉన్న ఫ్లెక్సీకి విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి, కౌన్సిలర్లు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అంజన్నను దర్శించుకున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్

మల్యాల, జూలై 18: కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన ఎమ్మెల్యేకు ఆలయ అధికారులు, సిబ్బంది, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ అధికారులు ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌కు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేయగా, అర్చకులు ఆశీర్వచనం చేసారు. కార్యక్రమంలో ఆలయ ఉపప్రధాన అర్చకులు చిరంజీవస్వామి, జితేందర్, ఆలయ పర్యవేక్షకులు సునీల్, శ్రీనివాసశర్మ, సీనియర్ అసిస్టెంట్ రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సంజయ్‌కుమార్‌ను సత్కరిస్తున్న ఆలయ సిబ్బంది

నమస్తే తెలంగాణ CLASSIFIED

OLD AGE HOME

★ఒమేగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం|| చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-AII

CHANGE OF DATE OF BIRTH

★I, **YELLALA BHARATHI MOTHER** of No. 16122727H, Rank: NK, Name: **YELLALA KIRAN KUMAR,** R/o. H.No.4-64/6/3, Village: Porandla, Mandal: Thimmapur, Dist: Karimnagar, State: Telangana, Pin:505469, My Correct Date of Birth is 01/01/1974 but not 08/06/1974 vide affidavit dated 18/07/2024, Henceforth My Date of Birth is 01/01/1974 for all Purposes.
NTK-0000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571

అమ్మ మాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమం

జగిత్యాల రూరల్/ఇబ్రహీంపట్నం /కోరుట్ల రూరల్/ సారంగాపూర్/ మల్యాల/ పెగడపల్లి, జూలై 18: జగిత్యాలలోని భీరయ్య గుడి అంగన్‌వాడీ సెంటర్‌లో గురువారం అమ్మమాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా టీచర్లు అవగాహన ర్యాలీ తీశారు. ఐదేళ్లలోపు చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కేంద్రాల్లో విద్యా బోధన తీరు, సౌకర్యాలు, పోషకాహారం పంపిణీ గురించి వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ స్వరూప, అంగన్‌వాడీ టీచర్లు మాధవి, రజిత, సుజాత, మాధవి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం మండలం డబ్బా, కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు. సారంగాపూర్ మండలం రేచపల్లిలో సూపర్‌వైజర్ శైలజ, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, బోడ రెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు శాంత, ఏఎన్ఎం మమత, అంగన్‌వాడీ టీచర్లు గంగజమున, శారద, డేజీపాల, స్వప్న, జమున, సుజాత, ఆయాలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. మల్యాల మండలం ముత్యంపేటలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ గాజుల పవిత్ర, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాజయ్య, వెంకటేశ్వర్లు, అంగన్‌వాడీ టీచర్లు శోభ, గంగ, శారద, పద్మ, మమత, శారద తదితరులు పాల్గొన్నారు. పెగడపల్లిలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ మహేశ్వరి, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

దాడి కేసులో నిందితుల అరెస్టు

మల్యాల, జూలై 18: కూతురిని ప్రేమిస్తున్నాడని యువకుడి తండ్రిపై దాడి చేసిన ఘటనలో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు సీఐ నీలం రవి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మ్యాడంపల్లి గ్రామానికి చెందిన బాసవేని గంగాధర్ కూతురు, అదే గ్రామానికి చెందిన గుర్రం రాజ్‌కుమార్ కొద్ది రోజులుగా ప్రేమించుకుంటున్నారు. విషయం తెలిసిన బాసవేని గంగాధర్ తన కూతురుతో మాట్లాడవద్దని రాజ్‌కుమార్‌ను పలుమార్లు హెచ్చరించినా అతనిలో మార్పు రాలేదు. దీంతో విసుగు చెందిన గంగాధర్ తన తమ్ముడు బాసవేని అంజయ్యతో కలిసి ఈనెల 14న రాత్రి రాజ్‌కుమార్ ఇంటికి వెళ్లగా, అతడు లేకపోవడంతో తండ్రి చిన్న మల్లయ్యపై కత్తితో దాడి చేయగా, గాయాలయ్యాయి. రాజ్‌కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. నిందితులు బాసవేని గంగాధర్, బాసవేని అంజయ్యను గురువారం అరెస్టు చేసినట్లు తెలిపారు. సమావేశంలో ఎస్ఐ ఎస్ఐ నరేశ్‌కుమార్, పోలీసులు కనకయ్య, మల్లారెడ్డి, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

రాయికల్, జూలై 18: పట్టణానికి చెందిన భువనగిరి భీమయ్య తన సెల్‌ఫోన్ రెండు నెలల క్రితం పోగొట్టుకున్నాడు. కాగా, రాయికల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు సీఈఐఆర్ యాప్ గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ అశోక్ గురువారం భీమయ్యకు ఫోన్ అందజేశారు.

ఇంటి నిర్మాణాన్ని నిలిపివేయాలి

రాయికల్, జూలై 18: పట్టణంలోని పోచమ్మ గుడి వద్ద జరుగుతున్న ఇంటి నిర్మాణాన్ని ఆపాలని హిందూ ధార్మిక సంఘాల సభ్యులు గురువారం తహసీల్దార్ ఎండీ ఖయ్యూమ్‌కు ఫిర్యాదు చేశారు. ఇక్కడ నాయకులు కాయితి గంగాధర్, తిరుకోవెల సురేందర్, కొత్తపెల్లి సంజీవ్, సామల సతీశ్, కోల శంకర్, శ్రీగద్దె సుమన్, పిన్నంశెట్టి వినోద్, భరత్, సుతారి రాజేశం, సుతారి కిషన్, మదిరే నవీన్, హిందూ ధార్మిక, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రైస్ మిల్లులో తనిఖీలు

రాయికల్, జూలై 18: మైతాపూర్ గ్రామంలోని శివమణి రైస్‌మిల్లులో గురువారం పౌరసరఫరాల, విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టారు. రైస్ మిల్లులో వడ్లు, బియ్యం నిల్వలను పరిశీలించారు. ఈ తనిఖీల్లో సిరిసిల్ల పౌరసరఫరాల శాఖ డీఎం జితేంద్రప్రసాద్, విజిలెన్స్ ఆఫీసర్ లక్ష్మీరెడ్డి, తహసీల్దార్ ఖయ్యూం, ఎస్ఐ అశోక్, పౌరసరఫరాల ఇన్‌స్పెక్టర్ మహేశ్వరరావు పాల్గొన్నారు.

తీజ్ ఉత్సవాలకు విప్ హాజరు

కథలాపూర్, జూలై 18: మండలంలోని కలికోట తండాలో గురువారం సాయంత్రం నిర్వహించిన తీజ్ ఉత్సవాలకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ఆలయంలో పూజలు చేశారు.

మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడికి సన్మానం

కథలాపూర్, జూలై 18: కథలాపూర్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన చెదలు సత్యనారాయణ మున్నూరుకాపు సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికై గురువారం తొలిసారిగా కథలాపూర్‌కు రాగా ఘన స్వాగతం పలికి, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం నాయకులు వెలిచాల సత్యనారాయణ, గాండ్ల స్వామి, ఆకుల నర్సయ్య, న్యావనంది శేఖర్, జవ్వాజి గణేశ్, గాండ్ల మోహన్‌రెడ్డి, కట్ట శంకర్, అంగ మహేశ్, వేముల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ ఆలయంలో మాజీ ఎమ్మెల్యే పూజలు

నెత్తిన బోనంతో ఆలయానికి వస్తున్న మాజీ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

కోరుట్ల రూరల్, జూలై 18: మోహన్‌రావుపేటలోని పోచమ్మ ఆలయంలో అమ్మవారికి గురువారం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు-సరోజన దంపతులు బోనాలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు నత్తి రాజ్‌కుమార్, సహకార సంఘాల అధ్యక్షులు సింగిరెడ్డి నర్సారెడ్డి, గడ్డం ఆదిరెడ్డి, బండి భూమయ్య, ఆర్బీఎస్ జిల్లా మాజీ అధ్యక్షుడు చీటి వెంకట్రావు, నాయకులు దుంపేట రమేశ్, వనతడుపుల అంజయ్య, రాజనర్సయ్య, ఇప్ప రాజేందర్, ముత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మొహర్రం

జగిత్యాల టౌన్, జూలై 18: జిల్లా కేంద్రంలోని టవర్‌సర్కిల్ వద్ద గురువారం మొహర్రం వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పీరీలకు కందురలు, మలిదలు, కుడుకల పేర్లు, దస్తీలను కానుకలుగా సమర్పించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. యువకులు పులి వేషధారణలో ఆకట్టుకున్నారు. అనంతరం పీరీలను తహసీల్ చౌరస్తా, కొత్తబస్టాండ్ మీదుగా ఊరేగింపుగా తీసుకెళ్లి చింతకుంట చెరువులో నిమజ్జనం చేశారు.

మొక్కలు నాటిన నాయకులు

కోరుట్ల, జూలై 18: పట్టణంలోని 15వ వార్డులో గురువారం వన మహోత్సవంలో భాగంగా కాంగ్రెస్ నాయకులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిరుపతి, కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు, కౌన్సిలర్లు ఆడెపు కమల-మధు, మోర్తాడు లక్ష్మీనారాయణ, నాయకులు వెంకటి, స్వామి, భూమేశ్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతురాలికి అభినందన

ధర్మపురి, జూలై 18: ధర్మపురి పట్టణానికి చెందిన జక్కు ప్రసన్న తమిళనాడులోని కోయంబత్తూర్ అగ్రికల్చర్ యూనివర్సిటీలో అగ్రికల్చర్ అగ్రోనామి సబ్జెక్ట్‌లో పీహెచ్‌డీ పూర్తి చేసింది. గురువారం పీహెచ్‌డీకి సంబంధించిన ప్రొవిజనల్ డిగ్రీ సర్టిఫికెట్ తీసుకున్నది. కాగా, ప్రసన్నను పలువురు పట్టణవాసులు అభినందించారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన విప్

కథలాపూర్, జూలై 18: కథలాపూర్ మండలం తాండ్ర్యాల గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ మహిపాల్‌రెడ్డి బుధవారం మృతిచెందగా, బాధిత కుటుంబసభ్యులను గురువారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

ఆత్మీయ సత్కారం

కోరుట్ల రూరల్, జూలై 18: పైడిమడుగు ప్రభుత్వ పాఠశాల ఆవరణలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను గురువారం పూర్వ విద్యార్థులు, గ్రామకమిటీ సభ్యులు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, గ్రామ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

మేడిపల్లి, జూలై 18: మేడిపల్లి మండలం మాచాపూర్ గ్రామానికి చెందిన దొడ్డి రాజేశ్‌కుమార్ ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ భీమారం, మేడిపల్లి మండలాధ్యక్షులు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, ఏనుగు రమేశ్‌రెడ్డి గురువారం పరామర్శించారు. 50 కిలోల బియ్యం అందజేశారు. వారి వెంట కాంగ్రెస్ నాయకులు చేపూరి నాగరాజు, సాయిని గంగారెడ్డి, చిరంజీవి, సాన నరేశ్, దేవయ్య, చంద్రయ్య, రాజేందర్, రాకేశ్ తదితరులున్నారు.

గోరింటాకు వేడుకలు

కోరుట్ల, జూలై 18: పట్టణంలోని మాస్టో జూనియర్ కళాశాలలో గురువారం ఆషాఢ మాసాన్ని పురస్కరించుకొని గోరింటాకు వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థినులు చేతులకు గోరింటాకు ధరించి సందడి చేశారు. కార్యక్రమంలో కళాశాల నిర్వాహకులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

కోరుట్ల, జూలై 18: పట్టణంలోని వాసవీ కల్యాణ భవనంలో గురువారం ఆవోపా ఆధ్వర్యంలో విద్యార్థులకు కొత్త క్రిమినల్ చట్టాలు, మత్తు పదార్థాలు, మూఢ నమ్మకాలు, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కోరుట్ల సీఐ సురేశ్ బాబు మాట్లాడుతూ, విద్యార్థులు నూతన చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సెల్‌ఫోన్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం విద్యాలయాల వద్ద ప్రత్యేక నిఘా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల నిర్వాహకులు, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీని సందర్శించిన ఆర్డీవో

మల్లాపూర్, జూలై 18: మండల కేంద్రంలోని కేజీబీవీని మెట్‌పల్లి ఆర్డీవో శ్రీనివాస్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే, విద్యార్థులకు వండిన మధ్యాహ్న భోజనం పరిశీలించి పలు సూచనలను చేశారు. ఆయన వెంట తహసీల్దార్ వీర్‌సింగ్, పాఠశాల ప్రత్యేకాధికారి శ్రీలత, ఆర్ఐ సురేశ్, తదితరులున్నారు.

పంట రుణ మాఫీ హర్షణీయం

సీఎం ప్రసంగాన్ని వింటున్న ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, రైతులు, అధికారులు

జగిత్యాల టౌన్, జూలై 18: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంట రుణమాఫీ అమలు చేయడం హర్షణీయమని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. అంబారిపేట రైతు వేదికలో గురువారం నిర్వహించిన రుణమాఫీ సంబురాలకు హాజరయ్యారు. అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి రుణమాఫీపై ఇచ్చిన ప్రసంగాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో కలిసి తిలకించారు. అదనపు కలెక్టర్ రాంబాబు, ఏవో వినీల, ఎంపీడీవో విజయలక్ష్మి, ఎంపీవో సలీం, ఏఈవో నాగరాజు, నాయకులు రవీందర్‌రెడ్డి, రమేశ్‌రావు, గంగాధర్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ విడుతల వారీగా రుణమాఫీ

సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని వింటున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, తదితరులు

రాయికల్, జూలై 18: రాష్ట్ర ప్రభుత్వం అర్హులందరికీ విడుతల వారీగా రుణమాఫీ చేస్తుందని పట్టభద్రుల ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి పేర్కొన్నారు. అల్లీపూర్ రైతు వేదికలో రుణమాఫీపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని అధికారులతో కలిసి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తిలకించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

వినియోగదారుల సమస్యలను పరిష్కరిస్తాం

మల్లాపూర్, జూలై 18: గ్రామాల్లోని విద్యుత్ వినియోగదారుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక చైర్మన్ రామకృష్ణ పేర్కొన్నారు. గురువారం రాఘవపేటలోని విద్యుత్ సబ్‌స్టేషన్ కార్యాలయ ఆవరణలో విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక (లోకల్‌కోర్టు) నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యుత్ వినియోగదారుల సమస్యలను ఈ వేదికలో ఫిర్యాదు చేస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. అలాగే, ఈ వేదికలో ఐదు ఫిర్యాదులు రాగా, రెండు వెంటనే పరిష్కరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మెంబర్ ఫైనాన్స్ సభ్యుడు కిషన్, ఫోర్త్ మెంబర్ రాజాగౌడ్, ఏడీఈ శ్రీనివాసరావు, ఏఈలు, విద్యుత్‌శాఖ సిబ్బంది, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గోపాల కాలువల పండుగ

మెట్‌పల్లి రూరల్, జూలై 18: మెట్‌పల్లి మండలం బండలింగాపూర్ గ్రామంలో గోపాల కాలువల పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వీధుల వెంట తిరుగుతూ మొక్కలు నాటి పూజలు చేశారు. అలాగే సమృద్ధిగా వర్షాలు కురవాలని పెద్దచెరువులో పూజలు చేశారు. వేడుకల్లో వీడీసీ అధ్యక్షుడు చెప్యాల రాజం, అంగిరి గంగాధర్, మహేందర్, శివయ్య, కృష్ణ, శంకర్, నరేందర్, రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

కొడిమ్యాల, జూలై 18: సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు తుర్కాశీనగర్ గ్రామాన్ని గురువారం ఆయన సందర్శించారు. పీహెచ్‌సీ వైద్యురాలు పరమేశ్వరి, తదితరులున్నారు.